# "అమృతవేళ మహత్వము, స్మృతిలో కూర్చునే విధి మరియు లాభాలు (మధువనంలో జరిగిన వర్క్‌షాప్‌ల సారాంశము)."

ఉదయం వేళను అమృతవేళ అని ఎందుకు అంటారు.

వేళ అనగా సమయము మరియు అమృతము అనగా అమరులుగా చేస్తుంది, అమృతము పవిత్రముగా ఉంటుంది, ఏ సమయంలోనైతే సతోగుణ ధారణ జరుగుతుందో ఆ సమయమే అమృతవేళ. అప్పుడు వాయుమండలం కూడా సతోప్రధానంగా లేక పవిత్రంగా ఉంటుంది. ఇటువంటి సతోప్రధాన పవిత్ర సమయంలో ప్రియమైన బాబా స్మృతి అనే అమృతధారతో సర్వఖజానాలు మనల్ని అమరులుగా చేస్తాయి. మనము అమరపదవిని పొందుతాము అనగా జన్మజన్మాంతరాల కొరకు సదాకాలికంగా బేహద్‌లోని సర్వ అధికారాలకు అధికారులుగా లేక యజమానులుగా అయిపోతాము.

## అమృతవేళ లేవడం ద్వారా కలిగే లాభాలు

1. అమృతవేళలో సహజంగానే ప్రాప్తి యొక్క లాభాన్ని పొందగల్గుతారు.
2. తెరిచి ఉన్న బండారాల నుండి ప్రాలబ్ధపు జోలెను నింపుకోగల్గుతారు.
3. వరదాత మరియు భాగ్యవిధాత అయిన బాబా నుండి భాగ్య రేఖను సహజముగా మరియు శ్రేష్ఠముగా దిద్దుకోగల్గుతారు.
4. ఆ సమయంలో బాబా ప్రేమస్వరూపంలో ఉంటారు, కావున ఎంతో ప్రేమను పొందవచ్చు
5. ఏది కావాలనుకుంటే అది, ఎన్ని జన్మలకు కావాలనుకుంటే అన్ని జన్మలవరకు, ఏ విధమైన ప్రాప్తి కావాలనుకుంటే ఆ ప్రాప్తిని పొందగలరు.
6. సమయము సతోప్రధానంగా ఉన్న కారణంగా సతోప్రధాన స్థితి సహజముగానే తయారవ్వగలదు మరియు భవిష్య సతోప్రధాన ప్రపంచంలో శ్రేష్ఠ పదవిని పొందగల్గుతారు.
7. అమృతవేళ స్మృతి చేయడం ద్వారా రోజంతా స్వతహాగానే సంతోషం ఉంటుంది, రోజంతా బాబా స్మృతి స్వతహాగానే కలుగుతూ ఉంటుంది మరియు ప్రతి కార్యంలోను బాబా సహాయం స్వతహాగానే లభిస్తూ ఉంటుంది.

## అమృతవేళ లేవకపోవడంవల్ల కలిగే నష్టాలు

1. సర్వప్రాప్తుల స్వర్ణిమ అవకాశమును పోగొట్టుకుంటారు మరియు ప్రాప్తి నుండి వంచితులైపోతారు.
2. రోజంతటి ఫౌండేషన్ బలహీనమైపోతుంది.
3. రోజంతటిలో ప్రతి పురుషార్థంలోను ఎక్కువగా కష్టపడవలసి ఉంటుంది మరియు ప్రాప్తి తక్కువగా లభిస్తుంది.
4. నడుస్తూ, తిరుగుతూ అలసటను అనుభవం చేసుకుంటారు, నిరుత్సాహులుగా కూడా అయిపోతారు.
5. భిన్న భిన్న రకాల వ్యర్థ సంకల్పాలు తిరుగుతూ ఉంటాయి.
6. సంతోషము లేక నషా నిరంతరమూ ఉండజాలదు.
7. మాయ యుద్ధము జరిగినప్పుడు ఒకసారి ఓటమి, మరోసారి విజయము అనుభవమవుతుంది, సదాకాలికంగా విజయులుగా ఉండలేకపోతారు.

Brahma Kumaris – Ph: +91 95 3355 3366